


# రివ్కా

ముందు తరానికి పాఠాలు

# రివ్కా

**ముందు తరానికి పాఠాలు**

---

## చిన్న చిన్న గుంపుల సమూహం కోసం
## 12 వారాల వ్యూహం

రివ్కా ను ఉపయోగించి, యేసు ఎవరు? ఆయనను వెంబడించడం అంటే ఏమిటి? అనే విషయాలను మరింత చక్కగా అర్ధం చేసుకోవడం

# నాయకుల మార్గదర్శి

## మీ చుట్టూ ఉన్న సమాజంలో ఆయన రాజ్యాన్ని నిర్మించడానికి అర్ధవంతమైన రీతిలో దేవుడు మిమ్మల్ని వాడుకుంటాడు

మీరు మొట్టమొదటిసారిగా యేసు ఎవరో తెలుసుకున్న సందర్భం గుర్తుందా? ఆయన కనికరాన్ని, మృదుత్వాన్ని, పరిశుద్ధతను, సాత్వికాన్ని, రాజసాన్ని మీరు చూశారు. నీ నిరీక్షణకు నిలువెత్తు రూపం ఆయన. సకల దేశాల నిరీక్షణ ఆయన.

అపోస్తలుడైన యోహను వ్రాస్తున్నాడు - ' అటు తరువాత నేను చూడగా, ఇదిగో, పతి జనములో నుండియు ప్రతి వంశములో నుండియు ప్రజలలో నుండియు, ఆయా భాషలు మాటలాడు వారిలో నుండియు వచ్చు, ఎవడును లెక్కింప జాలని యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్న వారై, ఖర్జూరపు మట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొర్రెపిల్ల ఎదుటను నిలువబడి - సింహాసనాసీనుడైన మా దేవునికిని, గొర్రెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహా శబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి. (ప్రకటన 7 :9-10)

రారాజును గూర్చిన జ్ఞానము మీ చేతుల్లో ఉంది. మీ తోటివారితో కలిసి ఎదుగుతూ, వారు ఇతరులతో ఆయనను గూర్చి పంచుకొనేలా వారిని తయారుచేయాలనే ఆశ మీకుంది.

" కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్దాత్ముని యొక్కయు నామము లోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను. ( మత్తయి 28:19-20)

శిష్యులను తయారుచేసి, వారికి బాప్తీస్మమిచ్చి, వారికి బోధించాలని ఆయన మనకు చెప్పాడు. సదాకాలము మనతో కూడా ఉంటానని ఆయన వాగ్దానమిచ్చాడు. మనము ఆయనకు విధేయులమయ్యేలా సహాయం చేయడానికి ఈ స్టడీ మనకు ఓ గొప్ప సాధనమవుతుంది.

మొదటి శతాబ్దపు సమాజం అనుభవించిన ఆనందాలు, ఆవేదనల కలబోతయే ఈ రివ్కా కథ. మనలను ప్రేమించే దేవుడు, ప్రస్తుత కాలానికి కావలసిన శక్తిని, భవిష్యత్తు కు కావలసిన నిరీక్షణను ఎలా ఇస్తాడో వీరి కథ మనకు స్పష్టంగా చూపిస్తుంది కుటుంబ సభ్యులు, స్నేహితులు మొదలైన చిన్న గుంపులలో ఉపయోగించడానికి ఇది ఒక గొప్ప సాధనం. ఒక్కొక్క ఎపిసోడ్ చూస్తున్నపుడు, యేసు జీవితం, ఆయన చేసిన అద్భుతాలు, ఆయన మరణ పునరుత్థానాలను వారు మరింత తేటగా తెలుసుకోగలుగుతారు. కేవలం ఆయన ఏమైయున్నాడో దానిని బట్టే అనేకులు ఆయనను వెంబడించేలా ఒప్పింపబడతారు. ఇతరులు ఆయనను గూర్చి మరింతగా తెలుసుకోవడానికి ఇష్టపడతారు. ఈ సిరీస్ ముగింపులో, రివ్కా - చిన్న గ్రూప్ డిస్కషన్స్ కు ఆహ్వానం అందిస్తుంది. దానికోసం జీసస్ ఫిల్మ్ ప్రాజెక్ట్ ద్వారా సిద్ధపరచబడిన "యేసును గూర్చి ఆలోచిద్దాం" లేదా "యేసును తెలుసుకుందాం" అనే సాధనాలు ఉన్నాయి.

రివ్కా ను ఉపయోగించుకోవడానికి సుళువైన 4 మెట్లు

# మొదటి మెట్టు 01

## ఎవరికి సువార్త అందించాలనుకుంటున్నావో ముందుగా నిర్ణయించుకో

ఎవరు మరింతగా యేసును గూర్చి తెలుసుకోవాలని నీవు కోరుకుంటున్నావు? నీకు దగ్గరలో ఉన్న ఒక గ్రామమా? నీకు ఇరుగు పొరుగున ఉన్నవారా? నీ స్నేహితులా? లేక నీ తోటి ఉద్యోగులా?

మొదట ఆ స్థలంలో ఒక 'సమాధాన పాత్రురాలిని' గుర్తించండి. లూకా 10:6 లో యేసు 72 మంది శిష్యులను నియమించి, వారిని పంపుతూ - వారు వెళ్ళే ప్రతీ స్థలంలో ఒక సమాధాన పాత్రుని కొరకు చూడమని ఆజ్ఞాపించాడు.

ఆ సమాధాన పాత్రురాలు   ఖచ్చితంగా విశ్వాసే కానక్కరలేదు. యేసు క్రీస్తును గూర్చి, ఆయన బోధను గూర్చి ఆసక్తి కలిగిన వ్యక్తి అయినా ఫర్వాలేదు.

- తన చుట్టూ ఉన్నవారి మధ్య అందరికీ బాగా తెలిసిన వ్యక్తి, ఇతరులను ప్రభావితం చేయగల వ్యక్తి అయి ఉండాలి.
- తన చుట్టూ ఉన్నవారికి మిమ్మల్ని పరిచయం చేయడానికి ఇష్టపడే వ్యక్తి అయి ఉండాలి. ఈ రివ్కా ఫిల్మ్ చూడడానికి ఇతరులను ఆహ్వానించడంలో మీకు సహాయం చేయడానికి ఇష్టపడే వారై యుండాలి.
- తన చుట్టూ ఉన్నవారికి మిమ్మల్ని పరిచయం చేయడానికి ఇష్టపడే వ్యక్తి అయి ఉండాలి. ఈ రివ్కా ఫిల్మ్ చూడడానికి ఇతరులను ఆహ్వానించడంలో మీకు సహాయం చేయడానికి ఇష్టపడే వారై యుండాలి.

ఆ వ్యక్తితో మంచి అనుబంధం పెంపొందించుకోవడం మంచిది. ఆమెతో అనుబంధం పెంపొందించుకోవడానికి ఈ మూడంచెల విధానాన్ని ఉపయోగించవచ్చు.

**ప్రార్థించండి**
ఆ సమాధాన పాత్రురాలు ఎవరో చూపించమని దేవుని ప్రార్థించండి. ఆ వ్యక్తితో పరిచయం పెంచుకొని, తన ప్రార్థనావసరతలేమిటో  తెలుసుకోండి.

**శ్రద్ధ వహించండి**
తన అవసరతలేమిటో మీకు అర్థమయ్యాక ఆ అవసరతలు తీర్చడం ద్వారా తన విషయమై శ్రద్ధ వహించండి. ఒక నిజమైన స్నేహితురాలిగా, సహాయకురాలిగా తనకు మీరు ఉండండి.

**పంచుకోండి**
ఒకవేళ తనకు యేసుక్రీస్తు ను గూర్చి తెలియనట్లయితే, అవకాశం దొరికినపుడు క్రీస్తును గూర్చి తనతో పంచుకోండి.

# రెండవ మెట్టు 02

## రివ్కా ఫిల్మ్ చూపించండి

ప్రధానంగా దీనిని స్త్రీ బృందాల కోసం వాడుతుంటాము. అయితే, పురుషులు, కుటుంబాల కోసం కూడా ఈ వనరులను వాడుకోవచ్చు.

రివ్కా ఒక ఎపిసోడ్ చూడడానికి కొంతమంది స్త్రీలను ఆహ్వానించండి. సమాధాన పాత్రురాలి ఇంటిలోనే ఇది జరగవచ్చు. వీలైతే భోజనం లేదా స్నాక్స్ ఇవ్వండి. వచ్చిన ప్రతీ వ్యక్తి పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహించండి. ధారాళమైన ఆతిథ్యం ఇవ్వండి.

'జీసస్ ఫిల్మ్ ప్రాజెక్ట్' వెబ్ సైట్ లోను, 'జీసస్ ఫిల్మ్ యాప్' లోను **రివ్కా** మీకు అందుబాటులో ఉంది. . ఇది 34 భాషలలో అందరికీ ఉచితంగానే లభ్యమౌతుంది. Leader's Quick Reference Guide (Page 7) లో ఉన్న QR కోడ్ ను స్కాన్ చేసి కూడా దీనిని పొందవచ్చు.

ఈ ఫిల్మ్ చివరిలో, వచ్చిన వారికి 2 ఆహ్వానాలు ఇవ్వండి.

1. యేసును వెంబడించమని, వచ్చిన స్త్రీలను ఆహ్వానించండి. మీ రక్షణానుభవ సాక్ష్యమును కూడా పంచుకోవచ్చు. అయితే దానిని ఫిల్మ్ లో మీరు చూసిన కథకు అనుగుణంగా ఉండేలా చూసుకోండి.

2. ఆ మరుసటి రోజు యేసును గూర్చి మరింతగా మాట్లాడుకోవడానికి వారిని ఆహ్వానించండి. వారి తోటి స్నేహితులెవరికైనా ఆసక్తి ఉంటే, వారిని కూడా తీసుకొని రమ్మని చెప్పండి.

ఆ తర్వాత, వచ్చిన స్త్రీ లందరిని పరిచయం చేసుకోండి. వారితో సమయం గడపడం ద్వారా వారిని గూర్చి మరింత గా తెలుసుకోండి. వారు చూసిన ఫిల్మ్ లోని కొన్ని భాగాలు వారి జీవితం లోని కొన్ని బాధాకరమైన భాగాలను బయటకు తేవచ్చు. అవసరాన్ని బట్టి వారితో వ్యక్తిగతంగా ప్రార్థన చేయడానికి సిద్ధంగా ఉండండి.

ముఖ్యమైన, శ్రేష్ఠమైన సంగతి ఇప్పుడొస్తుంది.

# మూడవ మెట్టు 03

## మీ క్రొత్త చిన్న రివ్కా బృందాన్ని ప్రారంభించండి.

యేసు క్రీస్తును గూర్చి ఆసక్తి  చూపించిన ప్రతీ స్త్రీ కొరకు, పేరు పేరున ప్రార్థించండి. అలాగే మీ చిన్న బృందం కొరకు కూడా ప్రార్థించండి. ఆమె హృదయమనే నేల పరిశుద్ధాత్ముని చేత మెత్తన చేయబడునట్లు ప్రార్థించండి. యేసును గూర్చిన ప్రతీ కథ వారిపై గుర్తించదగినంత ప్రభావము  చూపగలుగునట్లు ప్రార్థించండి. ఆ కథలతో వారు వ్యక్తిగతంగా కనెక్ట్ అయ్యేలా వారికోసం ప్రార్థించండి.

**రివ్కా** లో మొత్తం 12 భాగాలున్నాయి. ఇవీ వాటి టైటిల్స్.

1. **కుటుంబంలో**
2. **చేతి పని**
3. **అనుదిన ఆహారము**
4. **కష్ట సమయాలు**
5. **గాలి, బావులు.**
6. **సమాధానమును కనుగొనుట**
7. **స్నేహితులు, శత్రువులు**
8. **దీపాలను శుభ్రం చేయడం**
9. **వివాహ దినం**
10. **వరస తప్పిన కుట్టు**
11. **జననాలు**
12. **వార్తను పంచుకోవడం.**

రాబోయే రోజుల్లో  మీ క్రొత్త బృందం యేసు ఎవరో, ఆయనను వెంబడించడం అంటే ఏమిటో  అర్థం చేసుకోవడంలో ఎదుగుతూ ఉంటారు. దాంతో పాటు క్రైస్తవ సహవాసపు మధురానుభూతిని కూడా వారు అనుభవిస్తారు

ప్రతీ మీటింగ్ లో శ్రద్ధ, పురికొల్పు, ఎదుగుదల ఉండేలా చూడడానికి  మనం "మూడు మూళ్ళు"  పద్ధతిని ఉపయోగిస్తాము. అందులో మూడు భాగాలు ఉంటాయి -  **వెనక్కి చూడు, పైకి చూడు, ముందుకు చూడు.**

మీకు దేవుడిచ్చిన పిలుపును నెరవేర్చడానికి **రివ్కా** తయారు చేయబడింది. మీరున్న సమాజపు సాంస్కృతిక అవసరాలకు అనుగుణంగా దీనిని మలచుకోవడానికి మీకు స్వాతంత్ర్యం ఉంది.

# మూడు మూళ్ళు

## శిష్యత్వపు శిక్షణా విధానం


వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా  ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో  పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.


పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ  రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని  మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.


ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# నాల్గవ మెట్టు: 04

## మరో అడుగు ముందుకు వెయ్యి

చివరి పాఠంలో, **ఇతరులతో ఈ సంగతులు పంచుకోవడం ఎలా** అనే విషయాలు ఉంటాయి. నీ బృందంలో ఉన్న వారు వారి తర్వాతి మెట్టుకు వెళ్ళేలా దారి చూపించడం చాలా అవసరం. నీ బృందంలో ఉన్నవారిలో కొందరిని వారి స్వంత బృందాలు ప్రారంభించేలా పురికొల్పడానికి ఇదో మంచి అవకాశం. మీ  గుంపు ఇంకా తమ సహవాసాన్ని కొనసాగించాలని కోరుకుంటే, గ్రూప్ స్టడీ కోసం మరో అంశాన్ని ఎన్నుకోవడం మంచిది.
"యేసును గూర్చి ఆలోచించండి (Consider Jesus)" లేదా "యేసును  తెలుసుకోండి (Knowing Jesus)" అనే అంశాలను  మీరు స్టడీ చేయవచ్చు. వీటిని గూర్చిన మరింత  సమాచారం ఈ క్రింది సైట్ లలో దొరుకుతుంది.

యేసును గూర్చి ఆలోచించండి: www.jesusfilm/org/consider-jesus/

"యేసును తెలుసుకోండి" : www.jesusfilm/org/partners/resources/strategies/knowing-jesus

"యేసును తెలుసుకోండి" ప్రమోషనల్ వీడియో: www.youtube.com/watch?v=MkYpNK50vKk

Consider Jesus

Knowing Jesus

Knowing Jesus Promo

# నాయకుల మార్గదర్శి

## ఒక్కొక్క భాగాన్ని స్టడీ చేయడం ఎలా

రివ్కా ఫిల్మ్ ఎపిసోడ్ లుగా విభజించ బడింది. కాబట్టి వారానికొక్క ఎపిసోడ్ ను,  ఇవ్వబడిన విధానంలో స్టడీ చేయడం ఉత్తమం. ఇందులోని వాక్యాలను **పరిశుద్ధ గ్రంథం (O.V)** నుండి తీసుకున్నారు.

అన్ని ప్రశ్నలను ఒక్క వారంలోనే పూర్తి చేయాల్సిన పని లేదు.   ఆ వారంలో చూసిన ఎపిసోడ్ లో యేసును గూర్చి ఏమి చెప్పబడింది, రివ్కా జీవితం ఎలా మారింది అనే విషయాలను గ్రూప్ మెంబెర్స్  ధారాళంగా చర్చించే అవకాశం కల్పించడమే కీలకం. మీ గ్రూప్ కు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం కూడా ఫెసిలిటేటర్ గా మీ బాధ్యత.  మీ పాత్ర - వినడం, నడిపించడమే గానీ బోధించడం కాదు.

ఈ ఎపిసోడ్స్ చూడడానికి జీసస్ ఫిల్మ్ ప్రాజెక్ట్ యాప్ లేదా వెబ్ సైట్ కు వెళ్లి, ఒక్కొక ఎపిసోడ్ టైటిల్ తో వెదకండి. ఈ క్రింది QR code ను ఉపయోగించి కూడా మీరు వాటిని చూడవచ్చు.

**తన రాజ్య వ్యాప్తి కొరకు దేవుడు  మిమ్మల్ని వాడుకుంటాడనే విశ్వాసంతో మీరు పనిచేస్తుండగా, దేవుడు మిమ్మును దీవించును గాక! అదే మా ప్రార్ధన.**

**RIVKA Episodes**

# 1 మొదటి పాఠం : కుటుంబంలో

ఈ ఎపిసోడ్ దేవుని దగ్గరకు రావడానికి మనకున్న మార్గం మీద దృష్టి పెడుతుంది.



వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

యేసు - "నేనే మార్గమును, సత్యమును, జీవమును. నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు....." అని చెప్పెను .
యోహాను 14:6



పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. ఏ పాత్ర మీకు బాగా దగ్గరగా అనిపిస్తుంది? ఎందుకు?

2 తను ప్రార్థన చేసినపుడు, దేవుడు తన ప్రార్థన వినట్లేదేమోనని మరియంకు అనిపించింది. మీకు కూడా అలాగే అన్పించిన ఒక సందర్భాన్ని గూర్చి చెప్పండి.

3. దేవుడు మనలను అంగీకరించి మన ప్రార్థన వినాలంటే మనమేం చేయాలి?
   a. యాకోబు 2:10 చదవండి. ఒక వ్యక్తి, ఆజ్ఞలలో చాలా వాటికి విధేయత చూపించి, ఒక్క విషయంలో అవిధేయత చూపితే, ఆ వ్యక్తి దేవుని యెదుట అంగీకరించబడుతుందా?

   b. యోహాను 14:6 చదవండి. దేవుని చేరుకునే మార్గం ఏమిటి?

4. మీలో కొంతమందికి దేవునితో అనుభంధం ఉంది. అయితే కొంతమంది ఇంకా అక్కడిదాకా రాలేదు. ఇప్పుడు, మనం దేవుని తెలుసుకోవడం ఎలాగో చూద్దాం. (ఒక్కొక్కరికి "నాలుగు ఆత్మీయ నియమాలు" అనే చిన్న పుస్తకాన్ని ఇవ్వండి, లేదా GodTools appను ఉపయోగించి సువార్తను పంచుకోండి. క్రీస్తును స్వీకరించగోరే వారిని మీతో కలిసి ప్రార్థించమని ఆహ్వానించండి.)

---



ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొకరు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 2 రెండవ పాఠం: చేతి పని

ఈ ఎపిసోడ్ , యేసును వెంబడించే వారంతా దేవుని కుటుంబమే అని బోధిస్తుంది.

వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికీ, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి,
దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను." - యోహాను 1:12

పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. దేవుడు వారి జీవితంలో ఎలా పనిచేస్తున్నాడో వివరించడానికి రివ్కా గొర్రె బొచ్చును ఉపయోగించింది.. మురికిపట్టి ఉన్న గొర్రెబొచ్చును , శారా పూర్తి చేసిన తివాచీతో పోల్చి చెప్పడంలో ఆమె చెప్పదలచుకున్నది ఏమిటి?

2. ఎఫెసీ 2:8-10 చదవండి. మనలోని ప్రతీ ఒక్కరిలో దేవుడు చేస్తున్న కార్యాన్ని గూర్చి ఈ వాక్యం ఏమి చెప్తుంది?

3. యోహాను 1:12-13 చదవండి.

   a. ఒక వ్యక్తి ఎలా దేవుని బిడ్డ అవుతుంది?

   b. ఇద్దరు వ్యక్తులు దేవుని బిడ్డలైతే, వారు ఒకరికొకరు ఏమౌతారు?

4. దేవుని పిల్లలముగా, మన చింతలు, భయాలు, సంతోషాలు అన్నీ ఆయన దగ్గరకు తీసుకురావచ్చు. అలా చేయగలిగిన ఒక మార్గం - ప్రార్థన. ప్రార్థన అంటే దేవునితో మాట్లాడడమే. ఇంతవరకు ఆయనకు చెప్పని విషయం ఏదైనా ఉంటే, ఈ రోజు దాని గురించి దేవునితో మాట్లాడాలనుకుంటున్నారా?

---

ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 3 మూడవ పాఠం: అనుదిన ఆహారం

ఈ ఎపిసోడ్ దేవుని వాక్య విశ్వసనీయతను ధృవీకరిస్తుంది.

వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

"ఒకడు తన ఊహను బట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదనిమొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చనుబట్టి కలుగలేదు గానీ, మనుషులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడిన వారై దేవుని మూలముగా పలికిరి."
2 పేతురు 1:20-21

పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. మరియం కు ఇంకా కొన్ని సందేహాలు ఉన్నాయి. సందేహం కలిగినపుడు మనమేమి చేయాలి?

2. "ఆయన మాటలు నిజమే అని నాకెలా తెలుస్తుంది? అని లైలా అడిగిన ప్రశ్నకు మరియం ఎలా జావాబిచ్చింది?

3. యేసు జీవితంలో నెరవేర్చబడిన ప్రవచనం (పాత నిబంధన/ క్రొత్త నిబంధన)
   a. కన్యక గర్భాన జన్మించడం (యెషయా 7:14 / లూకా 1:26-38)
   b. బెత్లేహేములో జన్మించడం (మీకా 5:2 / లూకా 2:1-7)
   c. శ్రమ పొందడం: మన పాపముల కొరకు ఆయన పొడవబడ్డాడు (యెషయా 53:4-5, 12 / యోహాను 10:16-30)

4. బైబిల్ నిజమే అని నమ్మి, మనం పూర్తిగా దాని మీద ఆధారపడవచ్చా?
   a. 2 తిమోతి 3:16 చదవండి. లేఖనాన్ని గూర్చి ఈ వాక్య భాగం ఏమి చెప్తుంది?
   b. 2 పేతురు 1:20-21 చదవండి. ప్రవచనం ఎక్కడినుండి వస్తుంది?

5. సందేహం కలిగినపుడు సామెతలు 3:5-6 గుర్తు చేసుకోండి.

---

ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 4 నాల్గవ పాఠం: కష్ట సమయాలు

అత్యంత కష్టతరమైన సమయాలలో కూడా దేవుని సహాయం కొరకు మనం ఆయనపై ఆధారపడవచ్చు అని ఈ ఎపిసోడ్ మనకు నేర్పిస్తుంది.

వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

> దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు. కావున భూమి మార్పునొందినను నడిసముద్రములలో పర్వతములు మునిగినను, వాటి జలములు ఘోషించుచు నురుగు కట్టినను, ఆ పొంగునకు పర్వతములు కదిలినను మనము భయపడము. - కీర్తనలు 46:1-3

పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. పట్టణంలోని ప్రజలు, దాడి జరగడానికి కారణమేమిటని చెప్పారు?
2. శారా, లైలా, ఆయూబ్ లు దానికి ఎలా స్పందించారు?
3. కీర్తన 46:1-3 , 34:17-19, 40:1-2 చదవండి.
    a. దావీదు, ప్రాచీన భక్తులు తమ సమస్యలను ఎలా ఎదుర్కొన్నారు?
    b. ఈ వచనాలనుండి దేవుని గూర్చి మీరేమి నేర్చుకున్నాము?
    c. సమస్యలు ఎదురైనపుడు వాటికి మనం ఎన్ని రకాలుగా స్పందించ వచ్చు?

---

ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్ధించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొకరు ఒకరు ప్రార్ధించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్ధించండి.

# 5 ఐదవ పాఠం: గాలి, బావులు

ఈ ఎపిసోడ్, పరిశుద్ధాత్మ శక్తిలో జీవించడం ఎలాగో నేర్పిస్తుంది.

వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

"మరియు మద్యముతో మత్తులై యుండకుడి ......... అయితే ఆత్మపూర్ణులై యుండుడి"
ఎఫెసీ 5:18

పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. పరిశుద్ధాత్మకు గాలికి ఉన్న సారూప్యం ఏమిటి?
2. ప్రాచీన స్వభావం చేదైన బావిని ఎలా పోలి ఉంది? నవీన స్వభావం మంచి బావిని ఎలా పోలి ఉంది?
3. ఆత్మీయ శ్వాస, అనుక్షణం పరిశుద్ధాత్మునిపై ఆధారపడేలా మీకు సహాయం చేస్తుంది.
    a. నిస్వాసము: నీ జీవితంలో పాపమున్నదని గ్రహించిన వెంటనే దానిని ఒప్పుకో. నీ వలన తప్పు జరిగినదని దేవునితో ఒప్పుకొని, ఆయన క్షమాపణను బట్టి వందనాలు చెల్లించు.
    b. ఉచ్వాసము: నీ జీవితాన్ని యేసుకు స్వాధీనం చేయి. తన సన్నిధితోను, శక్తితోను నిన్ను నింపునట్లు ఆయన మీద ఆధారపడు.
4. పరిశుద్ధాత్మ చేత నింపబడడానికి నీవేమి చేయగలవు?
    a. ఎఫెసీ 5:18 చదవండి. ఇక్కడ ఇవ్వబడిన ఆజ్ఞ ఏమిటి?
    b. 1 యోహాను 5:14-15 చదవండి. ఆయన చిత్తానుసారంగా మనమేది అడిగినా ఆయన ఏమి చేస్తానని వాగ్దానం చేశాడు?
5. మీరు పరిశుద్ధాత్మ చేత నింపబడాలని ఇష్టపడితే, నాతో కలిసి ప్రార్థించండి. (పరిశుద్ధాత్మ చేత నింపబడడం ఎలా? అనే చిన్న పుస్తకంలో ఉన్న ప్రార్థన ఉపయోగించి వారిని ప్రార్థనలో నడిపించండి.

---

ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 6 ఆరవ పాఠం: సమాధానమును కనుగొనుట

ఈ ఎపిసోడ్, ప్రార్థన మీద దృష్టి పెడుతుంది.

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

వెనక్కి చూడు

---

"దేనిని గూర్చియు చింత పడకుడి గానీ ప్రతీ విషయము నందు కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియచేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మీ హృదయములకును, మీ తలంపులకును కావలి యుండును"
ఫిలిప్పీ 4:6-7

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

పైకి చూడు

1. ఈ ఎపిసోడ్ లో మీ మనసుకు హత్తుకున్న సంఘటన ఏమిటి?
2. ఆయూబ్ అరెస్ట్ అయిన తర్వాత స్త్రీలు ఏమని ప్రార్థన చేశారు? దేవుడు వారి ప్రార్థనకు ఎలా జవాబిచ్చాడు? ప్రతీసారీ మన ప్రార్థనకు ఆయన ఇలాగే జవాబిస్తారా?
3. లూకా 5:16, 6:12-13; మార్కు 1:35 చదవండి. యేసు చూపిన మాదిరి నుండి, ప్రార్థనను గూర్చి మనం ఏమి నేర్చుకోగలం?
4. ఫిలిప్పీ 4:6-7; యాకోబు 5:13, 1 యోహాను 14-15 చదవండి. ప్రార్థనను గూర్చి ఈ వచనాలు ఏమని చెప్తున్నాయి.?

---

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

ముందుకు చూడు

# 7 ఏడవ పాఠం: స్నేహితులు, శత్రువులు

మనం అందరినీ ప్రేమించాలని ఈ ఎపిసోడ్ నేర్పిస్తుంది.

వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

"కావున మీరు ప్రియులైన పిల్లల వలె దేవుని పోలి నడుచుకొనుడి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళ వాసనగా ఉండుటకు మనకొరకు తన్ను తాను దేవునికి అర్పణముగాను, బలిగాను దేవునికి అప్పగించుకొనెను.అలాగుననే మీరును ప్రేమ గలిగి నడుచుకొనుడి"
ఎఫెసీ 5:1-2

పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. శారా, మరియం, మరియు మూసా లకు ప్రజలంటే ఎందుకు ద్వేషం?
2. కొన్ని బంధాలు ప్రేమ అనే పునాదుల మీద కట్టబడ్డాయి. ఈ ఎపిసోడ్ లో మీరు చూసిన అలాంటి బంధాలను వివరించండి.
3. తాను ప్రేమించినంతగా హరూన్ తనను తిరిగి ప్రేమించక పోయినా, అతన్ని ప్రేమిస్తూనే ఉండడానికి రివ్కాకు వలసిన శక్తినిచ్చినది ఏమిటి?
4. లూకా 6:27-36 చదవండి. ప్రేమను గూర్చి యేసు మనకు ఏమి చెప్పారు?
5. గలతీ 5:16 చదవండి. యేసు చెప్పినట్లుగా చేయడానికి కావలసిన శక్తి మనకు ఎలా వస్తుంది?

---

ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 8 ఎనిమిదవ పాఠం: దీపాలను శుభ్రం చేయడం

దేవుడు, మనలో ప్రతీ ఒక్కరినీ విలువైన వారిగా ఎంచుతున్నాడని ఈ ఎపిసోడ్ చూపిస్తుంది.



వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా  ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో  పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి."
మత్తయి 5:16



పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ  రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని  మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. యాకూబ్ ను పెళ్లి చేసుకోవాలంటే  మరియం కు ఉన్న భయాందోళనలు ఏమిటి?  వాటి విషయమై రివ్కా తనకు ఇచ్చిన సూచనలు ఏమిటి?
2. గలతీ 3:28 చదవండి.  స్త్రీ పురుషులను దేవుడు ఎలా చూస్తున్నాడు?
3. మత్తయి 5:16 చదవండి; మన జీవిత ధ్యేయాన్ని గూర్చి యేసు ఏమని వివరిస్తున్నారు.
4. రోమా 12:4-6; 1 కొరింథీ 12:11-14  చదవండి. వరములను  తలాంతులను మనకు ఇచ్చేదెవరు?
5. మీకున్న విశేషమైన వరములు, తలాంతులు ఏమిటి? వాటిని మీరు ఎలా వినియోగించబోతున్నారు?

---



ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 9 తొమ్మిదవ పాఠం: వివాహ దినం

ఏ పరిస్థితిలోనైనా మనం సంతృప్తి కలిగి యుండాలని ఈ ఎపిసోడ్ మనకు నేర్పిస్తుంది.

వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

దీనస్థితిలో ఉండ నెరుగుదును, సంపన్న స్థితిలో ఉండ నెరుగుదును; ప్రతివిషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును ఆకలిగొనియుండుటకును, సమృద్ధికలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకొనియున్నాను.
నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" - ఫిలిప్పీ 4:12-13

పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. లూకా 10:38-42 లో చెప్పబడిన మరియ మార్త లను గూర్చిన కథ శారా చెప్పింది. మీలో ఎవరు ఆ కథను చెప్పగలరు?
2. దేవునితో నీ నడకను అత్యున్నత ప్రాధాన్యత గా చేసుకోవడానికి మీరేమి చేయగలరు?
3. ఈ వివాహపు ఏర్పాట్లు జరుగుతున్నపుడు, ఒంటరియైన దాలియా పరిస్థితి ఎలా ఉంది?
4. 1 కొరింథీ 7:6-8 చదవండి. ఏకాంగి గా ఉండడం, వివాహం చేసుకోవడం - రెండూ దేవుడిచ్చే బహుమానాలే అని పౌలు చెప్తున్నాడు. మన సంస్కృతికి అది ఏ రకంగా భిన్నంగా ఉంది?
5. ఫిలిప్పీ 4:12-13 & 19-20 చదవండి. ఏ స్థితిలోనైనా సంతృప్తి కలిగి యుండడానికి గల రహస్యమేమిటని పౌలు చెప్తున్నాడు"

---

ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 10 పదవ పాఠం: వరుస తప్పిన కుట్టు

ఈ ఎపిసోడ్, క్షమాపణను గూర్చి మనకు నేర్పిస్తుంది.

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

వెనక్కి చూడు

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

"కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి.
వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి" - కొలస్సే 3:12-14

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

పైకి చూడు

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. కోపం, చేదు స్వభావం - ఏ విధంగా వరుస తప్పిన కుట్టును పోలియున్నాయి?
2. మూసా రివ్కా పట్ల చాలా దారుణంగా వ్యవహరించాడు. ఆమె అతనిని ఎందుకు క్షమాపణ అడగాలి?
3. లూకా 6:27-28, కొలస్సీ 3:12-14, రోమా 12:14-19 చదవండి. మనలను బాధపెట్టిన వారి విషయంలో మనం ఎలా వ్యవరించాలి?
4. మీ జీవితంలో 'తప్పిపోయిన కుట్టు' లాంటివి ఏవైనా ఉన్నాయా? క్షమాపణను గూర్చి మీరు ఎవరితోనైనా మాట్లాడవలసి ఉందా?

---

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

ముందుకు చూడు

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 11 పదకొండవ పాఠం: పుట్టుకలు

హింసను, శ్రమను ఎదుర్కోవడాన్ని గూర్చి ఈ ఎపిసోడ్ దృష్టి పెడుతుంది?

వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

'ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగు చున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. ' క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి. 1 పేతురు 4:12-13

పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. చెరసాలలో దావూద్ కు ఏమి జరిగింది?
2. దావూద్ చెప్పిన కథనానికి మూసా, దాలియాలు ఎందుకలా ప్రతిస్పందించారు?
3. యేసుతో తనకు ఏర్పడిన క్రొత్త అనుబంధాన్ని గూర్చి ఇతరులకు చెప్పాలనేది తన కోరిక అని దావూద్ అన్నాడు. తన కుటుంబం కానీ, ఇతరులు కానీ దానికి ఎలా స్పందిస్తారనే దానిని గూర్చి అతనికి ఎలాంటి భయమూ లేదు. తన కుటుంబానికి, స్నేహితులకు ఈ వార్తను ఎప్పుడు, ఎలా చెప్పాలని మీరు అతనికి సలహా ఇస్తారు?
4. కొలస్సీ 4:2-6 చదవండి
   a. మనం ఒకరికొరకు ఒకరం ఏ విధంగా ప్రార్థించాలని ఈ వాక్యభాగం చెప్తుంది?
   b. నమ్మని వారితో వివేకవంతంగా ప్రవర్తించడం ఎలా? కృపా సహితంగాను, ఉప్పు వేసినట్లు గానూ సంభాషణ ఉంటే ఎలా ఉంటుంది?
5. 1 పేతురు 4:12-13 చదవండి. హింసను ఎదుర్కొన్నపుడు మనం ఎలా స్పందించాలి?

---

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

ముందుకు చూడు

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# 12 పన్నెండవ పాఠం: వార్తను పంచుకోవడం

మన స్వంత విశ్వాస కథనాలను పంచుకోవడం ఎలాగో ఈ ఎపిసోడ్ నేర్పిస్తుంది.



వెనక్కి చూడు

**శ్రద్ధ చూపండి :** మీరెలా ఉన్నారో, ఏం చేస్తున్నారో పంచుకోండి.

**ఆరాధించండి :** సంగీతంతో గానీ, సాక్ష్యం తో గానీ దేవుని స్తుతించి ఆరాధించండి.

**ఆయన నమ్మకత్వాన్ని బట్టి సంబరం చేసుకోండి:** మీరు నేర్చుకుంటున్న వాటిని మీ జీవితానికి ఎలా అన్వయించుకుంటున్నారో పంచుకోండి.

**దర్శనం అందించండి:** క్రీస్తు కొరకు మీరు ఏమవ్వగలరో, మీ ద్వారా దేవుడు ఏమి చేయగలడో పంచుకోండి.

---

"కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామము లోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో, యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను" - మత్తయి 28:19-20



పైకి చూడు

**చూపించండి :** ఒక ఎపిసోడ్ చూడండి.

**చెప్పండి:** ఆ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను ఎవరైనా తమ స్వంత మాటల్లో చెప్పమని అడగండి.

**పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు మిగిలిపోతే వాటిని పూరించమని మిగతా వారిని అడగండి.

**చర్చించండి:** ప్రతీ పాఠం చివరన ఉన్న ప్రశ్నలను అడగండి.

1. మన కథను ఇతరులతో ఎలా పంచుకోవాలో తెలుసుకోవడానికి, దావూద్ ఒక చక్కని ఉదాహరణ.
    a. యేసును కలుసుకోక మునుపు తన జీవితం ఎలా ఉండేది?
    b. తను యేసును ఎలా కలుసుకున్నాడు?
    c. యేసును తెలుసుకున్న తర్వాత తన జీవితం ఎలా మారింది?
2. మత్తయి 28:19-20 చదవండి.
    a. మనమేమి చేయాలని యేసు ఆజ్ఞ ఇచ్చాడు?
    b. ఆయనిచ్చిన వాగ్దానం ఏమిటి?
3. దాలియా మరియం తో చెప్పుకున్న తన ఆందోళనలు ఏమిటి? వాటికి మరియం ఇచ్చిన సమాధానం ఏమిటి?
4. నీ స్వంత కథను ఇతరులతో చెప్పడానికి, ఈ క్రింది ప్రశ్నలకు జవాబివ్వండి
    a. క్రీస్తును కలుసుకోక మునుపు మీ జీవితం ఎలా ఉండేది?
    b. మీరు క్రీస్తును ఎలా కలుసుకున్నారు?
    c. క్రీస్తును కలుసుకున్నప్పటినుండి మీ జీవితం ఎలా మారింది?
5. మీ జీవితంలో ఉన్న వ్యక్తులలో ఇంకా యేసును ఎరగని వారు ఎందరున్నారు? నీ కథను, సువార్తను వారితో పంచుకోవడం కోసం ఒక అవకాశం ఇమ్మని దేవుని అడగండి.

ముందుకు చూడు

**అన్వయించండి:** ఈ రోజు నేర్చుకున్న దానికి మీ ప్రతిస్పందన ఏమిటో పంచుకోండి.

**సాధన చేయండి:** ఈ కథను ఒకరికొకరు చెప్పండి.

**పంచుకోండి:** ఈ రోజు చూసిన ఎపిసోడ్ లోని కథను వేరే వారికి చెప్పండి. వీలైతే వారిని వచ్చే మీటింగ్ కు ఆహ్వానించండి.

**ప్రార్థించండి:** ఆరోజు నేర్చుకున్న దానిని బట్టి దేవుని స్తుతించండి. ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి. సమాజంలో ఉన్న ఇతరుల కొరకు ప్రార్థించండి.

# నాల్గవ మెట్టు 04

## ముందడుగు వేయండి

మీ రివ్కా బృందంలో మొదటి మూడు మెట్లను విజయవంతంగా ముగించినందుకు మీకు శుభాకాంక్షలు. ఇక నాలుగవ మెట్టుకు వెళ్ళే సమయమిది. ఇంతకుముందు మనం నేర్చుకున్న ఆఖరి  పాఠం - సువార్త ప్రకటనను గూర్చి. మీ గ్రూప్ లో ఉన్నవారిలో కొందరిని, వారి వారి స్వంత బృందాలను ప్రారంభించేలా పురికొల్పడానికి ఇది మంచి తరుణం. ఒకవేళ మీ గ్రూప్ ఇంకా సహవాసాన్ని కొనసాగించాలని కోరుకుంటే, మీ గ్రూప్ స్టడీ కోసం "యేసును గూర్చి ఆలోచించండి" లేదా "యేసును తెలుసుకోండి" అనే సిరీస్ ను ఎంచుకోవడం మంచిదని మా సలహా.  వీటిని గూర్చిన మరింత సమాచారం కోసం ఈ క్రింద చూడండి..

Consider Jesus

Knowing Jesus

Knowing Jesus Promo

# రివ్కా

ముందు తరానికి పాఠాలు